22-02-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - ఈ శరీరముతో జీవిస్తూనే మరణించేందుకు 'నేను కూడా ఆత్మను, నీవు కూడా ఆత్మవు' అన్న ఈ అభ్యాసాన్ని చేయండి - ఈ అభ్యాసముతో మమకారము తొలగిపోతుంది"

ప్రశ్న:- అన్నింటికన్నా ఉన్నతమైన గమ్యము ఏది? ఆ గమ్యాన్ని ప్రాప్తి చేసుకునేవారి గుర్తులు ఏమిటి?

జవాబు:- దేహధారులందరి నుండి మమకారము తొలగిపోవాలి, సదా పరస్పరం సోదరులము అన్న స్మృతి ఉండాలి - ఇదే ఉన్నతమైన గమ్యము. ఎవరైతే నిరంతరము దేహీ-అభిమానులుగా అయ్యే అభ్యాసము చేస్తారో, వారే ఈ గమ్యాన్ని చేరుకోగలరు. ఒకవేళ దేహీ-అభిమానులుగా లేకపోతే ఎక్కడో అక్కడ, అయితే తమ శరీరములో కానీ లేక ఎవరో ఒక మిత్ర-సంబంధీకుల శరీరములో కానీ చిక్కుకుంటూ ఉంటారు. వారికి ఇతరులకు సంబంధించినది ఏదైనా ఇష్టం అనిపిస్తుంది లేక ఎవరో ఒకరి శరీరము ఇష్టం అనిపిస్తుంది. ఉన్నతమైన గమ్యానికి చేరుకునేవారు దేహాన్ని ప్రేమించలేరు. వారికి శరీర భానము తెగిపోయి ఉంటుంది.

ఓం శాంతి. ఆత్మిక తండ్రి ఆత్మిక పిల్లలతో అంటారు - చూడండి, నేను పిల్లలైన మీ అందరినీ నా సమానముగా తయారుచేయడానికి వచ్చాను . ఇప్పుడు తండ్రి తమ సమానముగా తయారుచేయడానికి ఎలా వస్తారు? వారు నిరాకారుడు, వారంటారు - నేను నిరాకారుడిని, పిల్లలైన మిమ్మల్ని నా సమానముగా అనగా నిరాకారులుగా తయారుచేసేందుకు, జీవిస్తూనే మరణించడం నేర్పించేందుకు వచ్చాను. తండ్రి స్వయాన్ని కూడా ఆత్మగా భావిస్తారు కదా. వారికి ఈ శరీర భానము లేదు. శరీరంలో ఉంటూ కూడా శరీర భానము లేదు. ఈ శరీరము వారిదైతే కాదు కదా. పిల్లలైన మీరు కూడా ఈ శరీర భానాన్ని తొలగించివేయండి. ఆత్మలైన మీరే నాతోపాటు రావాలి. నేను ఏ విధముగా ఈ శరీరాన్ని అప్పుగా తీసుకున్నానో, అలాగే ఆత్మలు కూడా పాత్రను అభినయించేందుకు శరీరాన్ని అప్పుగా తీసుకుంటాయి. మీరు జన్మ-జన్మాంతరాలు శరీరాలను తీసుకుంటూ వచ్చారు. ఇప్పుడు నేను ఏ విధంగా జీవిస్తూనే ఈ శరీరములో ఉన్నాను, అయినా కానీ అతీతంగా ఉన్నాను అనగా మరణించి ఉన్నాను. మరణించడము అని శరీరాన్ని విడిచిపెట్టడాన్ని అంటారు. మీరు కూడా జీవిస్తూ ఈ శరీరం నుండి మరణించాలి. నేను కూడా ఆత్మను, మీరు కూడా ఆత్మనే. మీరు కూడా నాతోపాటు రావాలా లేక ఇక్కడే కూర్చుండిపోవాలా? మీకు ఈ శరీరం పట్ల జన్మ-జన్మాంతరాల మోహము ఉంది. ఏ విధముగా నేను అశరీరినో, అలాగే మీరు కూడా జీవిస్తూ స్వయాన్ని అశరీరిగా భావించండి. ఇప్పుడు మనం బాబాతో పాటు వెళ్ళాలి. ఏ విధంగా ఇది బాబా యొక్క పాత శరీరమో, అదే విధంగా ఆత్మలైన మీది కూడా ఇది పాత శరీరము. పాత చెప్పును విడిచిపెట్టాలి. ఎలాగైతే నాకు దీని పట్ల మమకారము లేదో, అలాగే మీరు కూడా ఈ పాత చెప్పు నుండి మమకారాన్ని తొలగించండి. మీకు మమకారాన్ని పెట్టుకునే అలవాటు ఏర్పడి ఉంది. నాకు అలవాటు లేదు. నేను జీవిస్తూ మరణించి ఉన్నాను. అలాగే మీరు కూడా జీవిస్తూ మరణించాలి. నాతో పాటు రావాలంటే ఇప్పుడు ఈ ప్రాక్టీస్ చేయండి. శరీర భానము ఎంతగా ఉంటుందో, అసలు అడగకండి! శరీరము రోగగ్రస్థమైపోయినా కూడా ఆత్మ దానిని విడిచిపెట్టదు, దీని నుండి మమకారాన్ని తొలగించుకోవలసి ఉంటుంది. మనమైతే తప్పకుండా బాబాతోపాటు వెళ్ళాలి. స్వయాన్ని శరీరము నుండి అతీతముగా భావించాలి. దీనినే జీవిస్తూ మరణించడము అని అంటారు. మన ఇల్లే గుర్తుంటుంది. మీరు జన్మ-జన్మాంతరాలుగా ఈ శరీరంలో ఉంటూ వచ్చారు, అందుకే మీరు కష్టపడాల్సి ఉంటుంది. జీవిస్తూ మరణించాల్సి ఉంటుంది. నేను శరీరంలోకి తాత్కాలికంగానే వస్తాను. మరి మరణించి నడుచుకున్నట్లయితే అనగా స్వయాన్ని ఆత్మగా భావిస్తూ నడుచుకున్నట్లయితే ఏ దేహధారి పట్ల మమకారం ఉండదు. తరచుగా ఎవరో ఒకరికి ఎవరో ఒకరి పట్ల మోహం ఏర్పడుతుంది. ఇక అంతే, వారిని చూడకుండా ఉండలేరు. ఈ దేహధారుల స్మృతిని పూర్తిగా ఎగరగొట్టాలి ఎందుకంటే ఇది చాలా పెద్ద గమ్యము. తింటూ-తాగుతూ అసలు ఈ శరీరంలో లేనే లేనట్లుగా ఉండాలి. ఈ అవస్థను పక్కా చేసుకోవాలి, అప్పుడు 8 రత్నాల మాలలోకి రాగలుగుతారు. కష్టపడకుండా ఉన్నత పదవి ఏమైనా లభించగలదా. జీవిస్తూ ఉండగానే, చూస్తూ ఏమని భావించాలంటే - నేనైతే అక్కడి నివాసిని. ఏ విధంగా బాబా వీరిలో తాత్కాలికంగా కూర్చుని ఉన్నారో, అదే విధంగా ఇప్పుడు మనం కూడా ఇంటికి వెళ్ళాలి. ఏ విధంగా బాబాకు మమకారం లేదో, అదే విధంగా మనం కూడా దీని పట్ల మమకారాన్ని పెట్టుకోకూడదు. పిల్లలైన మీకు అర్థం చేయించడానికి తండ్రికి ఈ శరీరంలో కూర్చోవలసి ఉంటుంది.

ఇప్పుడు మీరు తిరిగి వెళ్ళాలి, అందుకే ఏ దేహధారి పట్ల మమకారం ఉండకూడదు. ఫలానావారు చాలా మంచివారు,

మధురమైనవారు అని ఆత్మ యొక్క బుద్ధి వెళ్తుంది కదా. తండ్రి అంటారు - శరీరాన్ని కాదు ఆత్మను చూడాలి. శరీరాన్ని చూడడం వలన మీరు చిక్కుకుని మరణిస్తారు. ఇది చాలా పెద్ద గమ్యము. మీకు కూడా జన్మ-జన్మాంతరాల యొక్క పాత మమకారము ఉంది. బాబాకు మమకారము లేదు అందుకే పిల్లలైన మీకు నేర్పించేందుకు వచ్చారు. తండ్రి స్వయంగా అంటారు - నేనైతే ఈ శరీరంలో చిక్కుకోను, మీరు చిక్కుకొని ఉన్నారు. నేను మిమ్మల్ని విడిపించడానికి వచ్చాను. మీ 84 జన్మలు పూర్తయ్యాయి, ఇప్పుడు శరీరం పట్ల భానాన్ని తొలగించివేయండి. దేహీ-అభిమానులుగా అయి ఉండకపోతే మీరు ఎక్కడో అక్కడ చిక్కుకుంటూ ఉంటారు. ఎవరో ఒకరి విషయం ఇష్టం అనిపిస్తుంది, ఎవరో ఒకరి శరీరం ఇష్టం అనిపిస్తుంది, అప్పుడు ఇంట్లో కూడా వారి స్మృతి కలుగుతూ ఉంటుంది. దేహంపై ప్రేమ ఉన్నట్లయితే ఓటమిని పొందుతారు. ఆ విధంగా చాలా మంది పాడైపోతారు. తండ్రి అంటారు - స్త్రీ-పురుషుల సంబంధాన్ని వదిలి స్వయాన్ని ఆత్మగా భావించండి. వీరు కూడా ఆత్మయే, నేను కూడా ఆత్మనే. ఆత్మగా భావిస్తూ-భావిస్తూ శరీర భానం తొలగిపోతూ ఉంటుంది. తండ్రి స్మృతి ద్వారానే వికర్మలు కూడా వినాశనమవుతాయి. ఈ విషయంపై మీరు మంచి రీతిలో విచార సాగర మంథనం చేయవచ్చు. విచార సాగర మంథనము చేయకుండా మీరు గెంతులు వేయలేరు. మేము తండ్రి వద్దకు తప్పకుండా వెళ్ళాలి అని దృఢంగా ఉండాలి. ముఖ్యమైన విషయము స్మృతికి సంబంధించినది. 84 జన్మల చక్రము పూర్తయ్యింది, అది మళ్ళీ ప్రారంభమవ్వనున్నది. ఈ పాత దేహం పట్ల మమకారాన్ని తొలగించ లేదంటే, అయితే తమ శరీరంలో కానీ లేక ఎవరో ఒకరి మిత్ర-సంబంధీకుల శరీరంలో కానీ చిక్కుకుపోతారు. మీరు ఎవరిపైనా మనస్సు పెట్టుకోకూడదు. స్వయాన్ని ఆత్మగా భావిస్తూ తండ్రిని స్మృతి చేయాలి. ఆత్మనైన నేనూ నిరాకారుడినే, తండ్రి కూడా నిరాకారుడే, అర్ధకల్పం మీరు భక్తి మార్గంలో తండ్రిని స్మృతి చేస్తూ వచ్చారు కదా. 'ఓ ప్రభూ' అని అన్నారంటే శివలింగమే ఎదురుగా వస్తుంది. ఏ దేహధారినీ 'ఓ ప్రభూ' అని అనలేరు. అందరూ శివుని మందిరానికి వెళ్తారు, వారినే పరమాత్మగా భావించి పూజిస్తారు. ఉన్నతోన్నతుడైన భగవంతుడు ఒక్కరే. ఉన్నతోన్నతమైనవారు అనగా పరంధామంలో నివసించేవారు. భక్తి కూడా మొదట ఒక్కరిదే అవ్యభిచారి భక్తి జరుగుతుంది. ఆ తర్వాత వ్యభిచారిగా అయిపోతుంది. కావున తండ్రి పిల్లలకు పదే-పదే అర్థం చేయిస్తారు - మీరు ఉన్నత పదవిని పొందాలంటే ఈ ప్రాక్టీస్ చేయండి. దేహ భానాన్ని వదలండి. సన్యాసులు కూడా వికారాలను వదిలేస్తారు కదా. ఇంతకుముందు వారు సతోప్రధానంగా ఉండేవారు, ఇప్పుడైతే వారు కూడా తమోప్రధానంగా అయిపోయారు. సతోప్రధానమైన ఆత్మ ఆకర్షిస్తుంది, అపవిత్ర ఆత్మలను ఆకర్షిస్తుంది ఎందుకంటే ఆత్మ పవిత్రమైనది. అయితే పునర్జన్మలలోకి వచ్చినా కూడా పవిత్రంగా ఉన్న కారణంగా ఆ ఆత్మ ఆకర్షిస్తుంది. ఎంతమంది వారికి అనుచరులుగా అవుతారు. పవిత్రతా శక్తి ఎంత ఎక్కువగా ఉంటే, అంత ఎక్కువ మంది అనుచరులు ఉంటారు. ఈ తండ్రి సదా పావనమైనవారు మరియు గుప్తమైనవారు. వీరు ఇద్దరు కదా, కానీ శక్తి అంతా వారిదే. వీరిది (బ్రహ్మది) కాదు. ప్రారంభంలో కూడా మిమ్మల్ని వారు ఆకర్షించారు. ఈ బ్రహ్మ కాదు ఎందుకంటే వారు సదా పావనుడు. మీరెవరు వీరి వెనుక పరిగెత్తలేదు. వీరు (బ్రహ్మ) అంటారు - నేను అందరికన్నా ఎక్కువగా పూర్తి 84 జన్మలు ప్రవృత్తి మార్గంలో ఉన్నాను. కావున వీరైతే మిమ్మల్ని ఆకర్షించలేరు. తండ్రి అంటారు - నేను మిమ్మల్ని ఆకర్షించాను. సన్యాసులు పవిత్రంగా ఉంటారు. కానీ నా వంటి పవిత్రమైనవారు ఇంకెవ్వరూ ఉండరు. వారైతే మొత్తం భక్తి మార్గపు శాస్త్రాలు మొదలైనవాటిని వినిపిస్తారు. నేను వచ్చి మీకు అన్ని వేద-శాస్త్రాల సారాన్ని వినిపిస్తాను. విష్ణువు నాభి నుండి బ్రహ్మ వెలువడినట్లుగా చిత్రాలలో కూడా చూపించారు, మళ్ళీ బ్రహ్మ చేతిలో శాస్త్రాలను చూపించారు. ఇప్పుడు విష్ణువు అయితే బ్రహ్మ ద్వారా శాస్త్రాల సారాన్ని వినిపించరు. కానీ మనుష్యులైతే విష్ణువును కూడా భగవంతునిగా భావిస్తారు. తండ్రి అర్థం చేయిస్తారు - నేను ఈ బ్రహ్మ ద్వారా వినిపిస్తాను. నేను విష్ణువు ద్వారా ఏమైనా అర్థం చేయిస్తానా. బ్రహ్మ ఎక్కడ, విష్ణువు ఎక్కడ. బ్రహ్మయే విష్ణువుగా అవుతారు, మళ్ళీ 84 జన్మల తర్వాత ఈ సంగమము వస్తుంది. ఇవైతే కొత్త విషయాలు కదా. ఇవి అర్థం చేయించేటువంటి ఎంత అద్భుతమైన విషయాలు.

ఇప్పుడు తండ్రి అంటారు - పిల్లలూ, జీవిస్తూ మరణించాలి. మీరు శరీరంలో జీవిస్తారు కదా. నేను ఆత్మను, నేను బాబాతోపాటు వెళ్ళిపోతాను అని భావిస్తారు. ఈ శరీరము మొదలైనవేవీ తీసుకువెళ్ళడానికి లేదు. ఇప్పుడు బాబా వచ్చారు, ఎంతో కొంత కొత్త ప్రపంచంలోకి ట్రాన్స్ఫర్ చేయాలి. మనుష్యులు మరుసటి జన్మలో పొందేందుకు దాన-పుణ్యాలు మొదలైనవి చేస్తారు. అలాగే మీకు కూడా కొత్త ప్రపంచంలో లభించనున్నది. ఇది కూడా - ఎవరైతే కల్పపూర్వం చేసి ఉంటారో, వారే చేస్తారు. తక్కువ, ఎక్కువ ఏమీ అవ్వదు. మీరు సాక్షిగా అయి చూస్తూ ఉంటారు. ఏమీ చెప్పాల్సిన అవసరం కూడా ఉండదు. అయినా కూడా తండ్రి అర్థం చేయిస్తారు - ఏదైతే చేస్తారో, దానికి సంబంధించి అహంకారం కూడా రాకూడదు. ఆత్మనైన నేను ఈ శరీరాన్ని వదిలి వెళ్తాను. అక్కడ కొత్త ప్రపంచంలోకి వెళ్ళి కొత్త శరీరాన్ని తీసుకుంటాను. రాముడూ వెళ్ళిపోయాడు, రావణుడూ వెళ్ళిపోయాడు.... అని కూడా అంటూ ఉంటారు.

రావణుడి పరివారము ఎంత పెద్దది. మీరైతే పిడికెడు మందే ఉన్నారు. ఇదంతా రావణుడి సాంప్రదాయము. మీ రాముని సాంప్రదాయము ఎంత తక్కువగా ఉంటుంది - 9 లక్షలు ఉంటారు. మీరు భూలోకపు సితారలు కదా. మాతా-పితలు మరియు పిల్లలైన మీరు ఉన్నారు. కావున తండ్రి పిల్లలకు పదే-పదే అర్థం చేయిస్తారు - మరజీవాగా అయ్యేందుకు ప్రయత్నించండి. ఒకవేళ ఎవరినైనా చూసినప్పుడు - వీరు చాలా మంచివారు, చాలా మధురంగా అర్థం చేయిస్తారు అని బుద్ధిలోకి వచ్చిందంటే, ఇది కూడా మాయ దాడి జరిగినట్లే, మాయ ఆశను చూపిస్తుంది. వారి భాగ్యములో లేకపోతే మాయ ఎదురుగా వచ్చేస్తుంది. ఎంత అర్థం చేయించినా కానీ కోపం వస్తుంది. ఈ దేహాభిమానమే ఈ పని చేయిస్తుంది అన్నది భావించరు. ఒకవేళ ఎక్కువగా అర్థం చేయిస్తే డిస్టర్బ్ అవుతారు అందుకే ప్రేమగా నడిపించాల్సి ఉంటుంది. ఎవరిపైనైనా మనసు పెట్టుకున్నట్లయితే ఇక అడగకండి, పిచ్చివారైపోతారు. మాయ పూర్తిగా వివేకహీనులుగా చేస్తుంది అందుకే తండ్రి అంటారు - ఎప్పుడూ ఎవ్వరి నామ-రూపాలలోనూ చిక్కుకోకండి. నేను ఆత్మను మరియు ఒక్క తండ్రి ఎవరైతే విదేహీగా ఉన్నారో, వారి పట్లనే ప్రేమను ఉంచాలి. ఇదే కష్టతరమైనది. ఏ దేహము పట్ల మమకారం ఉండకూడదు. అలాగని ఇంట్లో కూర్చున్నప్పటికీ - చాలా మధురమైనవారు, చాలా బాగా అర్థం చేయిస్తారు అని ఆ జ్ఞానమిచ్చేవారు గుర్తొస్తూ ఉండకూడదు. అరే, మధురమైనది జ్ఞానము. మధురమైనది ఆత్మ. శరీరం ఏమైనా మధురమైనదా. మాట్లాడేది కూడా ఆత్మయే. ఎప్పుడూ కూడా శరీరంపై ఆకర్షితులవ్వకూడదు.

ఈరోజుల్లోనైతే భక్తి మార్గం ఎంతగానో ఉంది. ఆనందమయీ మాతను కూడా తల్లీ-తల్లీ అంటూ తలచుకుంటూ ఉంటారు. అచ్ఛా, మరి తండ్రి ఎక్కడ ఉన్నారు? వారసత్వము తండ్రి నుండి లభిస్తుందా లేక తల్లి నుండి లభిస్తుందా? తల్లికి కూడా ధనము ఎక్కడి నుండి లభిస్తుంది? కేవలం తల్లీ-తల్లీ అని అనడం వలన పాపాలు ఏ మాత్రమూ తొలగవు. తండ్రి అంటారు - నన్నొక్కరినే స్మృతి చేయండి. నామ-రూపాలలో చిక్కుకోకూడదు, అలా చిక్కుకున్నట్లయితే ఇంకా పాపాలు జరుగుతాయి ఎందుకంటే తండ్రి ఆజ్ఞను పాటించనివారిగా అవుతారు. చాలామంది పిల్లలు మర్చిపోయి ఉన్నారు. తండ్రి అర్థం చేయిస్తారు - నేను పిల్లలైన మిమ్మల్ని తీసుకువెళ్ళేందుకు వచ్చాను అంటే తప్పకుండా తీసుకుని వెళ్తాను, అందుకే నన్ను స్మృతి చేయండి. నన్నొక్కడినే స్మృతి చేసినట్లయితేనే మీ పాపాలు తొలుగుతాయి. భక్తి మార్గంలో అనేకులను స్మృతి చేస్తూ వచ్చారు. కానీ తండ్రి లేకుండా ఏ పని అయినా ఎలా జరుగగలదు. తండ్రి ఏమైనా - తల్లిని స్మృతి చేయండి అని అంటారా. తండ్రి అయితే అంటారు - నన్ను స్మృతి చేయండి. పతిత-పావనుడిని నేను. తండ్రి డైరెక్షన్ పై నడవండి. మీరు కూడా తండ్రి డైరెక్షన్ పై ఇతరులకు అర్థం చేయిస్తూ ఉండండి. మీరు ఏమైనా పతితపావనులా. స్మృతి అనేది ఒక్కరినే చేయాలి. నాకైతే ఒక్క తండ్రి తప్ప ఇతరులెవ్వరూ లేరు. బాబా, నేను మీ పైనే బలిహారమవుతాను. శివబాబా పైనే బలిహారమవ్వాలి, మిగిలినవారందరి స్మృతి తొలగిపోవాలి. భక్తి మార్గంలోనైతే అనేకులను స్మృతి చేస్తూ ఉంటారు. ఇక్కడైతే ఒక్క శివబాబా తప్ప ఇతరులెవ్వరూ ఉండకూడదు. అయినా కానీ ఎవరైనా తమకు నచ్చినట్లు నడుచుకుంటే, వారికి ఎటువంటి గతి-సద్గతి లభిస్తుంది! బిందువును ఎలా స్మృతి చేయాలి అని తికమకపడతారు. అరే, 'నేను ఆత్మను' అని మీకు మీ ఆత్మ గుర్తుంది కదా. అది కూడా బిందు రూపమే. అలాగే మీ తండ్రి కూడా బిందువే. తండ్రి నుండి వారసత్వం లభిస్తుంది. తల్లి అయితే దేహధారి అవుతుంది. మీకు విదేహీ నుండే వారసత్వం లభించనున్నది, అందుకే మిగిలిన విషయాలన్నింటినీ వదిలి ఒక్కరితో బుద్ధియోగాన్ని జోడించాలి. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. శరీర భానాన్ని సమాప్తం చేయడానికి నడుస్తూ-తిరుగుతూ ఏమని అభ్యాసం చేయాలంటే - ఈ శరీరము నుండి మరణించినట్లుగా ఉన్నారు, అతీతముగా ఉన్నారు. ఈ శరీరములోని లేనే లేరు. శరీరాన్ని కాకుండా ఆత్మను చూడండి.

2. ఎప్పుడూ ఎవరి శరీరము పట్ల మీరు ఆకర్షితులవ్వకూడదు. ఒక్క విదేహీ అయిన తండ్రి పట్ల మాత్రమే ప్రేమను ఉంచాలి. ఒక్కరితోనే బుద్ధియోగాన్ని జోడించాలి.

వరదానము:- సేవ మరియు స్వ పురుషార్థము యొక్క బ్యాలెన్సు ద్వారా బ్లెస్సింగ్స్ (ఆశీర్వాదాల) ను ప్రాప్తి చేసుకునే కర్మయోగీ భవ

కర్మయోగీ అనగా కర్మ చేసే సమయంలో కూడా యోగము యొక్క బ్యాలెన్సు ఉండటము. సేవ అనగా

కర్మ మరియు స్వ పురుషార్థము అనగా యోగయుక్తము - ఈ రెండింటి బ్యాలెన్సును ఉంచేందుకు ఒకే మాటను గుర్తుంచుకోండి, అదేమిటంటే - తండ్రి చేయించేవారు మరియు ఆత్మనైన నేను చేసేవాడిని. ఈ ఒక్క మాట చాలా సహజముగా బ్యాలెన్సును తయారుచేస్తుంది మరియు సర్వుల ఆశీర్వాదాలు లభిస్తాయి. ఎప్పుడైతే చేసేవాడిని అన్నదానికి బదులుగా స్వయాన్ని చేయించేవానిగా భావిస్తారో, అప్పుడు బ్యాలెన్సు ఉండదు మరియు మాయ తన అవకాశాన్ని తీసుకుంటుంది.

స్లోగన్:- దృష్టితో సంతృప్తులుగా చేసే సేవ చెయ్యాలనుకుంటే బాప్ దాదాను తమ దృష్టిలో ఇముడ్చుకోండి.